

పులిబొమ్మ

వెలిచేటి వీరభద్రరావు

ఎర్రటి అరుణబింబం పడమటి దిక్కున క్రుంగుతూంది. అలా క్రుంగుతున్న సూర్యబింబం అంటే ఎంతో యిష్టం బాపిరాజుకి. ఆ తరువాత వచ్చే చిక్కని చీకటి అంటే మరింత యిష్టం. ఆ చీకటి అతడి బ్రతుకులో వెన్నెలై వెలలేని అమర సుఖాల్ని ప్రసాదించింది. నడివయసు దాటినా, మృదుత్వం కోల్పోని అతడి శరీరాకృతి ఈ రాజుకీ నాజూకైన నవయవ్వనపు తులను సైతం సమ్మోహన పరుస్తూంటుంది.

బాపిరాజు సుఖ భోగి. దానికోసం అతడేమీ కష్టపడడు. అతడికి చెమట పట్టగా ఆ పని టూళ్ళో ఎవరూ చూళ్ళేదు. అలాగని ఆ వూళ్ళో ఓరకం పడుచు పిల్లలలో పందెం వేయలేం. ఎందుచేతనంటే అది వేరే విషయం కాబట్టి.

సాయంత్రం నాలుగయ్యేవేళకు సిబ్బు లాచ్చి, పొన్నూరు ఖద్దరు పంచెతో ఆరడుగుల లందమైన విగ్రహం రాజవీధిలోంచి పొలం వైపు పోరుంటే గుడిసెల్లోంచి, పెంకుటిళ్ళ లోంచి మేడమిద్దెల మీదనుంచి గాజులసవ్వడి, ముసిముసి నవ్వులూ వినిపిస్తాయ్. మధ్య మధ్యన 'అదుగో మలుపు తిరిగిపోతున్నాడు బాపిరాజు' అనే సన్నటి గుసగుసలూ వినిపిస్తాయి.

అసలతడి జాతకమే అంత!!

అతడు అనుకొన్నది అనుకొన్నట్లుగానే జరిగిపోతోంది. అందుక్కారణం అతడప్పుడప్పుడు తెలివైన పనులు చేస్తుండటమే. అవసరంలో వున్నవాళ్ళకు వడ్డీకి అప్పులివ్వడం, పట్నంలో కొన్ని వ్యాపారాలకు డబ్బు సాయం చేసి అంతకు రెట్టింపు ప్రతిఫలాన్ని పొందడం ఆ తెలివైన పనుల్లో బాగాలు.

బాపిరాజు అస్త్రాద్రివైపు చూస్తూవుండగానే సంధ్య చీకటులు క్రమంగా చుట్టూ అలుముకోసాగాయి. పోలయ్య ఎదురుగా చేతులు కట్టుకుని నిల్చుని వున్నాడు.

ఖరీదయిన సిగరెట్ పొగ వుండి వుండి శూన్యంలో పరుచురుంటుంటే పోలయ్య చెప్పింది పూర్తిగా విన్నాడు బాపిరాజు.

"అవును. నేను అనుకున్నదే అయింది" మెల్లగా అన్నాడు బాపిరాజు.

పోలయ్య అదోరకంగా అయిపోయాడు. తన చాతకాని తనాన్ని వివరన్నా విత్తి చూపిస్తుంటే అతడలానే అయిపోతాడు. ఏదో భయం అతడిని ఆవహించింది.

బాపిరాజు ఆలోచనలో ఒక నిముషం భయంకరంగా గడిచింది. ఎదురుగా భయపడుతూ నిలుచున్న పోలయ్యవైపు చూశాడు.

ఇప్పుడే లభిస్తున్నది

ఆంధ్ర ప్రదేశ్ మంతటా!

— వెలుకు మించిన విలువను ఇచ్చే బార్‌సోప్.

మీ ప్రజాస్వామిక పరిశ్రమలో ఒక వన్నెగల మిన్నయైన ఉత్పత్తి.

తయారుచేయువారు:

KSO

కేరళ సోప్స్ అండ్ ఆయిల్సు లిమిటెడ్

కాలికట్-673 005

(కేరళ ప్రభుత్వంవారి పారిశ్రామిక సంస్థ)

edguild. KSO. 622 Tel

పులిబొమ్మ

'అయితే రాజయ్య నీ చుట్టమేగా..." ఏదో తెలిసిపోయినట్టుగా అన్నాడు బాపిరాజు.

'మీరట్టాగంటారని నాకు ముందే తెలు అయ్యగారూ. అందుకే యేరే ఏ మణిసినైన పంపించమని ముందే సెప్పినా!' ఎలాగ ధైర్యం తెచ్చుకుని అన్నాడు పోలయ్య.

'ఆఁ...ఆఁ...ఎంతయినా చుట్టమాయె!

'మీకు అంతే తెలుసు బాబూ! కా! ఆడి చుట్టాన్నయ్యాను కనకనే ఆడి సంగతి బాగా తెల్సు నన్నేకాదు. ఎవర్నడిగినా ఆణ్ణి గురించి చెబుతారు. ఆడు దయి దుడ బాబూ. జేట్టాదేవి నట్టింట తాండవ మాడ్తావుంది. అట్టాంటోడు మనకివ్వాల్సి డబ్బెట్టాగిత్తాడయ్యా!'

'ఒరేయ్! నేనింత వ్యాపారం ఎలా చేస్తున్నాను? ఏ మనిషి దగ్గరనుండి ఏ విధంగా నా క్కావలసింది రాబట్టుకోవాలో నాకు బాగా తెలుసు. నువ్వు చూస్తూ వుండు నేనే రాజయ్య దగ్గరనుండి వడ్డీతోసహా వసూలు చేస్తాను. అదీ రెండు రోజుల్లో!' చేతిలో సిగరెట్ దూరంగా విసిరేడు బాపిరాజు.

గుండెల్లో కలుక్కుమన్నట్లయి బాధగా బాపిరాజు వైపు చూస్తూ వుండిపోయాడు పోలయ్య

'సరే, నువ్వెళ్లి పని చూసుకో- ఆ... చూడూ, పులిబొమ్మమీద ఏదో బూజు చూశానిందాకా!'

బాపిరాజు మాటకు అదిరిపడి, హడావుడిగా లోపలికి వెళ్లాడు పోలయ్య.

నల్లటి విరుగుడు చావతో నిగనిగలాడుతున్న ఆ పులిబొమ్మ అంటే ఎంతో ఇష్టం బాపిరాజుకి. ఎప్పుడన్నా మనసు చికాకుగా వుంటే ఆ పులిబొమ్మ దగ్గర కాలం గడపడం అలవాటతడికి. పోలయ్య వెళ్లిన అయిదు నిముషాలకు లోనికి వెళ్లాడు బాపిరాజు నల్లగా నిగనిగలాడుతూ మెరుస్తూంది పులిబొమ్మ.

పట్నంలో ఏదో ఎక్జిబిషన్‌కి వెళ్ళి కొనుక్కొచ్చాడు దీన్ని-కొన్న కొత్తలో ఏమీ అనిపించలేదు కాని, క్రమంగా ఈ పులిబొమ్మ ప్రభావం తన వూహలమీద అద్భుతంగా పెత్తనం చేస్తుంటే, అప్పుడనిపించింది- 'ఈ పులిబొమ్మను మలిచిన శిల్పి కల్పనాశక్తి ఈ ప్రపంచంలో అన్ని శక్తులకన్నా గొప్పది అని!...'

బాపిరాజు దాని ఎదురుగా నిలచున్నాడు పులిబొమ్మ నిగనిగలు అతడి కళ్ళలో ప్రతిఫలిసున్నాయి. అతడి అంతరంగం క్షణాలలో మూగవోయినట్లయింది.

అందమైన సూర్యబింబం, చీకటి గుహడేల్లో యింకిపోయాయి.

రాజయ్యా, డబ్బూ – లిప మాత్రంలో అదృశ్యమయ్యాయి.

'దీని నడుము ఎంత బాగుంది?...'

'వరలక్ష్మి నడుస్తుంటే, సరిగ్గా నడుము దగ్గరే కులుకు విరుగుతుంది. ఎన్నిసార్లు తన గుండెలు ఝల్లుమనలేదు?...' బాపిరాజుకు యిష్టమైన ఆలోచనలు వస్తున్నాయి. పులిబొమ్మకు దగ్గరగా కూర్చున్నాడు.

అసలది పోలయ్యకు పెళ్ళాం కావడమేమిటి? ప్రపంచంలా యిదో కొత్త వింతలాగానూ ఉంది.

'చదువుకుందిట!...'పులిబొమ్మ పంజాను నిమిరాడు బాపిరాజు.

పోలయ్య బీతంగింజల కోసంవచ్చి ధాన్యపు కొట్టుదగ్గర నిలబడినప్పుడు పరీక్షగా చూసి అడిగాడు తను-

కళ్లలో బాపిరాజు బుద్ధిని మింగుతూ అంది వరలక్ష్మి 'అదు మంచోడు బాబుగారూ...ఎంతో మగాళ్లను చూశాను. కాని, పోలయ్య మావలా మనసడిగిన వాణ్ణి చూళ్ళేదు. మనువాడదానంటూ అందరూ ఈ శరీరం వైపు ఆశగా చూసినవాళ్ళే!... పోలయ్యకు నేను మనసిచ్చాను. అందుకే, కన్నోళ్లనీ, కట్టుకున్నోణ్ణీ వదిలి పోలయ్య పంచన చేరాను.'

'అంటే, పోలయ్యలో నీది మారుగనురా?...' ప్రశ్నలు వేస్తున్నపుడే బాపిరాజు మగసిరికి నిజమైన పరీక్ష.

అవునన్నట్టుగా తలాడించి అదోరకంగా చూసింది వరలక్ష్మి. ఆ క్షణంలో వంటిమీదున్న బట్టలరాక, ఆ నిలరాశాన్ని వంటికి చుట్టబెట్టుకోవాలనిపించిందామెకు.

'చదువుకున్నావుట, ఎంతవరకూ?' అప్పటికి ఆమెమీద ఒక అభిప్రాయం వచ్చింది బాపిరాజుకి. వరలక్ష్మి ముగ్ధ ఇప్పుడిప్పుడే జీవితంలోని అన్ని రుచులకూ దగ్గరవుతోంది.

'ఏడోతరగతివరకూ...మా వూళ్లో అంతే వుంది...పొరుగూరెళ్ళి చదవడానికి మాబాబు ఒప్పుకోలేదు.' మాటల్లోనే తన తెలివి తేటలు ప్రదర్శించాలని తాపత్రయపడి, అందులో నెగ్గలేక, తన శరీరపు కులుకుల్ని ప్రదర్శించి మాత్రం పూరుకుంది వరలక్ష్మి. ఆ కులుకులే బాపిరాజు మనసులో నాటుకుపోయాయి.

'పోలయ్యలో ఏముంది వాడి మొహం!... తను విదిల్చే నాలుగు జీతపు రాళ్ళలో వాడి వొళ్ళు బలిసివుంది. అయినా, వాడి కంటల్లో ఏదో కొద్దిగా ఆకర్షణ వుంది. దానికే భ్రమపడి పోయింది వరలక్ష్మి.

వరలక్ష్మి చూపుల్లో ఏదో విచిత్రమైన శక్తి వుంది. వాడిగా, సూటిగా ఎదుటివారిని భయపెడుతున్నట్టుగావుంటాయా చూపులు. కాని, ఆ చూపులు వెనుక దూరంగా ఎక్కడో మెరుపు మెరిసినట్టుగా తనకు యిష్టమైన ఏదో భావం కనిపిస్తుంది. ఆ చిన్న అధారంలో ముందుకు పోగలడా?... చూడాలి.

'నాయనా, రాజా, ప్రభాకరం వుత్తరం రాసినట్టున్నాడు. వీరువాలో పెట్టాను చూడు...' తల్లి లోపలినుండి హెచ్చరించడంతో పులిక్కిపడ్డాడు బాపిరాజు. కొడుకు ప్రవక్తి రాగానే మిగిలిన ఆలోచనలన్నీ ఎక్కడి వక్కడే నూయమయ్యాయి.

ప్రభాకరం ఒక్కగానొక్క కొడుకు. అపురూపంగా పెరిగాడు. బాపిరాజుకి పంచప్రాణాలు బార్య పోయాక, గతాన్నీ, భవిష్యత్తునూ ప్రభాకరంలోనే చూసుకుంటున్నాడు.

వేదనాత్రయి

డా. సి. నారాయణ రెడ్డి

ఈ కళ్ళు చూస్తున్నాయి –
దక్కు కలెరల వెనక
ఉసూరనే కళ్లను;
నిజానికి పట్టిన గ్రహణానికి
నిట్టూర్చే నొసళ్లను.

ఈ చెవులు వింటున్నాయి –
లొక్కుడు వడే గడ్డిపోచల
సుక్కతిరగని మూల్గులను;
చిక్కువడే జీవలతికల
పుక్కిలించే ఏడ్పులను.

ఈ వేళ్ళు మీటుతున్నాయి –
చచ్చునిదరలో వున్నా
చల్లారిపోని రాళ్లను
లెగిన బతుకు తీగ పైన
ఝరించే స్వరాలను.

ముద్దుగా పట్నంలో కాలేజీలో చదివిస్తున్నాడు. ఎంత డబ్బు కావలిస్తే అంతా పంపుతున్నాడు

ఉత్తరం తీసి చదివాడు బాపిరాజు. నిన్న మొన్నటి పసివాడు. వారానికి ఒక్కసారయినా వాణ్ణి చూడందే వుండలేడు తను.

నాన్నా!

నేనిక్కడ ఒక అమ్మాయిని ప్రేమించాను. పెళ్ళి చేసుకోవాలని అనుకుంటున్నాను. మీరు వచ్చి, అమ్మాయి తల్లిదండ్రులతో మాట్లాడితే బాగుంటుంది నా మాట కాదనరనే ధైర్యం, నమ్మకాలతో మీకీ వుత్తరం వ్రాస్తున్నాను మీ రాకకై ఎదురు చూస్తూ వుంటాను.

ప్రభాకరం.

మరో విషయం. అమ్మాయి కులం మనకు కుదరకపోతే పైగా పేదింటిపిల్ల. అందుచేత అన్ని విషయాలూ ఆలోచించుకుని మరి రండి. నేను మాత్రం ఆ అమ్మాయినే పెళ్ళి చేసుకోవడం ఖాయం.

కళ్ళు చికిట్లు కమ్మాయి బాపిరాజుకి. 'ఏమిటిది?... ఏం జరుగుతోంది? వాడి మీద ఎన్ని ఆశలు పెట్టుకున్నాడు తను!!... ఆశలన్నీ అడుగంటిపోవల్సిందేనా? ఎంత పని చేశాడు? విడు పసివాడా? అంతా తన భ్రమ... అసలు వాడికి చిన్నతనంనుండీ తనే స్వాతంత్ర్యం యిచ్చి చెడగొట్టాడు. చెడిపోవడం అంటే కాస్త కూస్తానా? కులం చెడుతుంది. అంతస్తు చెడుతుంది. అదే జరిగితే తను మేడమీది గదిలో తలుపు రేసుకుని పరువుకోసం జీవితాంతం బ్రతికున్న శవంలా కూర్చోవాలి.

'అయ్యగారూ!'

తల పైకెత్తి చూశాడు బాపిరాజు. పోలయ్య 'వెళ్లిపోడానికా' అన్నట్టుగా నిలబడి వున్నాడు.

'పనంతా అయిపోయిందా!' యధాలాపంగా అడిగిన బాపిరాజుకి చటుక్కున వరలక్ష్మి గుర్తుకు వచ్చింది. 'వెధవది, వీణ్ణి చూసినప్పుడల్లా వీడి పెళ్ళాం గుర్తుకు వస్తోంది. ఏమిటో యిది? రాతయింది నా లో మల్లె పూలు పెట్టుకుని వీడికోసం ఎదురుచూస్తూ వుంటుందేమో! మరి కాసేపట్లో వీడివొళ్ళు దాని వొళ్ళూ...'

'సరే వెళ్ళు. రేపు తొందరగా రా... పనుంది' పోలయ్య ఎదురుగుండా ఉంటే

డా. పి.వి.కె. రావ్, B.A., పెక్ స్పెషలిస్ట్,

వైద్యవిద్వాన్ - వైద్యాచార హస్తప్రయోగం, పరమాణు జలహీనత, అంటిమ చిన్నదగుట, స్త్రీ మనస్కలవము, బుక్కనమ్మ, ముఖరోగములకు, మూత్ర పరిక్ వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.

రా పూ ప్ క్లి ని క్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.

దేహపుష్టికి ఆరోగ్యానికి

పండిత-డి.గోపాలాచార్యులవారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం

(ప్రైవేట్)లిమిటెడ్

మదరాసు.

క్రొత్తది!

అమృతాంజన్ లిమిటెడ్‌వారి

విశిష్టమైన

ఆముదము

శుద్ధిచేసినది.
వాసనలేనిది.

మూడు సైజులలో లభిస్తుంది:
50 మిలి
100 మిలి
200 మిలి

OBM 3270 A TG

అమృతాంజన్ ఆముదము

పులిబొమ్మ

చికాకనిపించింది బాపిరాజుకి. మెల్లగా బయటికి వెళ్లిపోయాడు పోలయ్య. మళ్లీ కొడుకును గురించిన ఆలోచనలు ఈగలా ముసురుకున్నాయి.

'వెధవ ప్రేమా వీడూను! పెద్దవాళ్ళను విదిరించేంత ప్రేమా? అమ్మెలాగూపోయింది. బాబు కూడా పోయాడనుకున్నాడ? హన్నా! ఎంత పదిష్టు!! ఊళ్లో అందరికీ తన కొడుకు గురించి ఎంత గొప్పగా చెప్పుకుంటున్నాడు? అలాంటిదీరోజు వీడిటువంటి పాడు పనిచేస్తే, రేపు...అబ్బే వీల్లేదు. అలా ఎంత మాత్రం జరగడానికి వీల్లేదు. పోనీ, అంత 'ప్రభు' వుంటే డబ్బు పారేస్తే సరిపోను. అసలు అటువంటిదేమీ కుదరకే వీడిలా... మగసిరి బాధ తనకి తెలియందికాదు. అయినా కుర్ర నాగన్నలా...ఏది ఏమైనా ఈవిషయం చాలా తెలివిగా పరిష్కరించాలి. ఎంతయినా ఆలోచించాలి. చలపతిని ఈ విషయం తేల్చేయమంటే!...వాడసలే 'కత్తా? బద్దా?' రకం. ఏదో అన్ని విషయాలూ తెలుసుకోమనాలి. ఆ తరువాత అటునుంచి నరుక్కురావాలి.

'నాయనా రాజూ, భోజనానికి రా. ఆలస్యమైపోతోందిగా. అలా చదువుతూ కూర్చున్నావ్. ఏం రాశాడేనిటి నీ కొడుకు!' తల్లి మళ్లీ హెచ్చరించడంతో మెల్లగా లేచాడు బాపిరాజు.

భోజనం పూర్తయ్యాక కూడా అదే ఆలోచనలు చుట్టుముట్టడంతో చూరువైపు చూస్తూ, కళ్లు మూసుకుని ఆ వెంటనే నిద్రలోకి జారుకున్నాడు బాపిరాజు. అసలు ఆ రాత్రి తను ఒకరికి మాటిచ్చాన్నవిషయమే అతడి దృష్టికి రాలేదు.

మునసబుగారి కొత్త కోడలు చేతిలో ఇత్తడి చెంబుతో అర్రాత్రి బాపిరాజు పశువుల కొట్టంలో రెండు గంటలు నిలబడి, నిసుగేసి బాపిరాజునూ, బాపిరాజు మొగసిరినీ తిట్టుకుంటూ వెళ్ళిపోయింది. దారిలో తుమ్మముల్లు కూడా గుచ్చుకుంది.

* * *

ఆ మర్నాడు వుదయమే రాజవీధిలోంచి పొలంలోకి బయలుదేరిన బాపిరాజు పడమటి వీధి 'మొగ'లో పెడనీళ్ళు చిమ్ముతూ మునసబుగారి కొత్త కోడలు కనిపించింది.

గొంతులో అస్వస్థతా, దగ్గునుంచి వెంటనే ఉపశమనం

వా సి లా

పలకలు, అకుపచ్చని దగ్గు విళ్ళలు

U-VOC-4 Tel

పులిబొమ్మ

చూస్తూనే తన పొరపాటు గుర్తుకువచ్చి నాలిక్కరుచుకున్నాడు బాపిరాజు అటునుండే వెళ్ళవలసింది చటుక్కున కోమటి వీధివైపు తిరిగిపోయాడు' 'ఏమో! ఆ కోపంలో ఆ పేడగీళ్ళు మొహంమీద చల్లినా చల్లగలడు. అటువంటిదే కూడానూ. కుంటుతోందేవిటీ? ప్రహారీగోడ దూకాలని ప్రయత్నం చెయ్యలేదు కదా!'

పోలయ్య ఎడ్లకు దాణా మేపుతున్నాడు. ఎర్రని లే ఎండలో కండభాగా పట్టిన ఎడ్లు నిండుగా కనిపిస్తున్నాయి. దగ్గరకు వెళ్ళి ప్రేమగా దవడలమీద రెండు చరుపులు చరిచాడు బాపిరాజు. తిండిమాని బాపిరాజువైపు మోరలుచాచి నిలువబడ్డాయి ఎడ్లు రెండూ.

'సర్లే, సర్లే. పోలయ్యా నువ్వు మేపు' దూరంగా నిలబడి అన్నాడు బాపిరాజు. పోలయ్య నవ్వుకుంటూ చేతితో దాణా కలపసాగాడు.

'అయ్యగారూ! మీలో ఏవుందోగాని, అఖరికి ఈ నోరులేని పశువుక్కూడా మీరంటే ప్రాణమండి. మీ 'యిది' చూస్తే మీ ఇంట్లో వున్న పులిబొమ్మక్కూడా పేణాలొచ్చేత్తాయేమో! నామాటిని దానికో పెందనం బోను చేయించండి' పోలయ్య ప్రతి మాట వెనుకా వుప్పతిన్న విశ్వాసం తొంగి చూస్తూంది.

'అది సరేగాని పోలయ్యా, నువ్వీరోజు పట్నం వెళ్ళాలి' సాలోచనగా అన్నాడు బాపిరాజు. ఆశ్చర్యానందాలతో పోలయ్య కళ్ళు పెద్దవైనాయి.

'ఈరోజా?' అన్నాడు వింతగా. అతడి కళ్ళలో పట్నం, అయ్యగారు ఖర్చుకిచ్చే డబ్బులు, సినిమా బొమ్మా, కాఫీహోటేలు కదలుతున్నాయి.

'అవును. వీలునుబట్టి ఓ నాలోజులు అక్కడ వుండాలి.'

'నా లోజులా? ఎందుకు బాబూ' ఆనందంతో వెర్రి పట్టినట్టుగా వుంది పోలయ్యకు.

'నిన్న బాబు వుత్తరం రాశాడా అప్పటి నుండి మనసు మననులో లేదు నే నొక వుత్తరం రాసిస్తానుకానీ అది తీసుకెళ్ళి చలపతిగారికియ్యి. నాలోజు అక్కడుండి ఆయనేం చెబితే అది చెయ్యి. ఈలోగా బాబుకి మాతం ఎట్టి పరిస్థితిలోనూ' కనిపించకు. ఆ తరువాత నేనొచ్చి నిన్ను యింటికి పంపుతాను' బాపిరాజు పోలయ్యకు అలా మయ్యేలా చెబుతున్నాడు.

దూరంగా చల్లగిన్నె గంపలో పెట్టుకుని వయ్యారంగా నడుస్తూ వస్తున్నది వరలక్ష్మి బాపిరాజు గుండెలు పట్టు దప్పతున్నాయి.

'నా లోజులు నే లేకపోతే. యిక్కడ పస్తో బాబు!...' అమాయకంగా అన్నాడు తెలివైన పోలయ్య

'పనిదేముంది!... ఇంకో మనిషిని పెడతాను అన్నట్టు రాజయ్యను మధ్యాహ్నం కనపడమని చెప్పు ..వాడు చూసుకుంటాడులే పనంతా...' వరలక్ష్మి ఆకారం దగ్గరపడుతుంటే, మాటలు రాక, దగ్గర్లోనే లంక మీద పాదులనూ, వంగకుదుళ్ళనూ చూడ్డానికి వెళ్ళాడు బాపిరాజు.

'ఏమోయ్... పట్నం పోతన్నా... 'హుషారుగా అంటున్నాడు పోలయ్య.

'మరి...నాకేం తెస్తావ్?' వరలక్ష్మి నవ్వుతోంది. మాటలు వినపడుతున్నాయ్ బాపిరాజుకి.

'నీకేం తేవాలి?...' బహుశః తెల్లబోయుంటాడు పోలయ్య.

'నైలెక్స్ చీరట్టుకురా...' వరలక్ష్మి మురిపెంపోయింది.

'ఏంటదీ?...' నుదురు చిట్లించాడు పోలయ్య. వాడికామాట అర్థం కానట్టుంది. మళ్ళీ చెప్పింది వరలక్ష్మి. దాని ఖరీదు వినే సరికి చల్లన్నం మింగుడు పడలేదు పోలయ్యకీ. వరలక్ష్మి మరీ ముద్దుగా అడిగేసరికి కరిగిపోయాడు. కాదు మరీ!... చదూకున్న పెళ్ళామాయె.

'సర్లే, ఇయ్యాల అయ్యగోర్ని డబ్బు లిమ్మంటా...జీతంలో యియ్యగోసుకుంటారు. 'ఎండుమిరపకాయ నల్లగామాడ్చి లెచ్చినా, వుప్పులో అద్దినాకారం నసాళాని కంటేంది పోలయ్యకు.

'అదిగో, నువ్వెళ్ళి నాలుగు వంకాయలు కోసి అయ్యగారి కియ్యి. నేను ముంత కడిగి నాలుగు పుల్లముక్కలుతెస్తా పట్టు గెడుదువుగాని...' వరలక్ష్మి తలూపుతుంటే దూరంగా నూతివైపు వెళ్ళిపోయాడు పోలయ్య

వరలక్ష్మి బాపిరాజు దగ్గరకు వచ్చింది. బాపిరాజు తల పైకెత్తి చూశాడు. వరలక్ష్మి వయసు వెక్కిరిస్తున్నట్లనిపించింది.

'బాబుగారూ...నాలుగొంకాయలు కొయ్యమంటారా?' నమ్రతగా అంది వరలక్ష్మి.

సమాధానంగా 'ఊ...' అన్నాడు బాపిరాజు. వరలక్ష్మి వంకాయలు కోస్తూంది. తూర్పుగాలికి పైట ప్రక్కకు జరిగింది.

'నీ మొగుణ్ణి ఈలోజే పట్నం పంపుతున్నా...' గట్టిగానే అందామనుకున్నా పైకి గా వచ్చాయి మాటలు. వాలుగా ఓసారి బాపిరాజును చూసి, పైట సరిచేసుకుంది వరలక్ష్మి.

'ఆ పేటి తెమ్మంటున్నావ్?...చీరా?...' బాపిరాజు అనుకొన్నట్టుగానే గాలికి మళ్ళీ పైట పక్కకి జరిగింది.

ఆ మాటకి సిగ్గు పడి, ఆ సిగ్గును దాచుకోలేక కిసుక్కున నవ్వింది వరలక్ష్మి.

'డబ్బు నేనిస్తాలే, జేతంలో యిరగ్గొసుకోవడమేగా ...' బాపిరాజు మాటల్ని కృతజ్ఞతతో వింటోంది వరలక్ష్మి.

'ఈ రాతికి ...' గొణుగుతున్నట్టుగా అన్నాడు బాపిరాజు. చురుగ్గా కళ్ళెత్తి చూసింది వరలక్ష్మి. దూరంగా పోలయ్య చేతిలో కొన్నిపుల్లలతో వస్తున్నాడు.

'మీరు పట్టుగెడ్తారా, నేనే యింటికి తీసుకెళ్లనా?' వడిలో వంకాయల్ని చూపుతూ అంది వరలక్ష్మి.

'నువ్వు తీసుకెళ్లి యిచ్చిరా-' లేచి నిలుచున్నాడు బాపిరాజు. ఓసారి కాంక్ష నిండిన కళ్ళతో ఆమె చూపులతో చూపులు కలిపాడు. వరలక్ష్మి వొళ్ళు తొట్రుపడింది.

పోలయ్యతోచెప్పి యింటికి బయలుదేరాడు బాపిరాజు. చేను గట్టుమీద నడుస్తూ ఆలోచిస్తున్నాడు. 'ఎలాగైనా ఈరోజు రాత్రి వరలక్ష్మిని – ఆమె ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా సరే, ... ఆమెతో ఆ అనుభవం లేని ఈ జన్మ ... గూడెంలో ఓ ప్రక్కగా వుంది యిల్లు. పగలు బాగా చూసుకుంటే, రాత్రి రావడానికి యిబ్బంది వుండదు. రాజయ్య యిల్లు దగ్గరే ... వాణ్ణి డబ్బులు అడగటానికి వెళ్లి, అన్నీ చూసుకురావచ్చు...' ఆలోచిస్తూనే గూడెం దగ్గరకు వచ్చాడు బాపిరాజు. అతడి కళ్ళు పోలయ్య గుడిసెను పరీక్ష చేస్తున్నాయి.

'రాజయ్యా! ...' గట్టిగా పిలిచాడు అక్కడ నిలబడే ...

ఒక ఆకారం వూగుతూ ఎదురుగా నిలబడింది. దానివెనుకే మరో నాలుగు ఆకారాలు. బాపిరాజు ఒక్కసారి వణికిపడ్డాడు. మనుషులుకారు. ఏనుకలగూళ్ళు. రాజయ్య

మీకుపయోగించేపుస్తకాలు

- దైవదర్శిని:- 59 మందిసిద్ధులు,బాధలనిముక్తికి,దైవసాన్నిధ్యానికి-చెప్పిన దైవరహస్యాలు..రూ10,
- మూగికకర్షులు:- ఆకర్షణ,సమ్మోహనకనికట్టు,దివ్యదృష్టి,మెస్మరిజం నేర్చుకొనే పద్ధతులు.....రూ 5,
- మీస్వప్నఫలితాలు:- ఈస్వప్నాలఉద్దేశనరితో స్వప్నఫలితాలు సులభంగా తెలుసుకోవచ్చు...రూ 5,
- చేతిపనులు:- సర్కాకు,సంపాదనకు మీకాలవలసినవన్నీ సులభంగా చేసుకొనే పద్ధతులు.....రూ 5,
- ఐదువైద్యవిధానాలు:ప్రతిరోగానికి డాక్టర్లుచెప్పిన ఇంగ్లీషు,ఆయుర్వేద,ప్రకృతి,మాంత్రికహోమియోమందులు రూ16,
- జీవితరహస్యాలు:- దాంపత్యకామసూత్రాలు రూ5, ■ యువతి:-స్త్రీలకుకామసూత్రాలు రూ 5,
- సంతానము:-గర్భం రావుండా 70మార్గాలు రూ5, ■ రాకప్రియకథలు:-విశోదవర్ణంగారము.....రూ 5,
- మంత్రశక్తి:-మంత్రాలమహిమ వాటిసాధన..రూ5, ■ అద్భుతహాస్యకథలు:- నవ్వి,నవ్వించటానికి....రూ 5,

1తేకా2 పుస్తకాలకుపోస్టేజీసుమారు రూ4,అదనం,ఏమూడైనా తేకఅంతకుమించిఒకేసారికొంటే పోస్టు ఖర్చులుఉచితం-దేశసేవప్రచురణలు,5/3 ఆర్‌టి.పంజాగుట్టకోలనీ,హైదరాబాద్-4 కు వ్రాస్తే మీకావలసినవి వి.పి.పోస్టులో వచ్చును.

ముచ్చట గొలుపు మగువ ముంగురులకు కారణము

కేశవర్ధిని

నల్లని మృదువైన ముంగురులు నెరజాణ అందమును చిందచేయును. మీ కేశములు రాలిపోవునని భయపడవద్దు మీ ఇష్టప్రకారము కేశవర్ధిని కొబ్బరి నూనెతోకాని మంచినూనెతోకాని కలిపి ఉపయోగించవచ్చును. చిన్నప్పటినుంచి కేశవర్ధిని ఉపయోగించుట మీ మంచి అలవాటుగ నెంచండి. మీ ప్రేమికులకుగాని, మీ భర్తకుగాని, కేశవర్ధిని ఉపయోగించుటవలన కలిగిన మహత్తరమైన మార్పును విశదపరచండి.

కేశవర్ధిని
ప్రొడక్ట్సు
మద్రాసు

KP-1004-TE

కన్నల కలల పంట
కేశవర్ధిని మీయింట
ఆనాడు,ఈనాడు,ఏనాడు
కేశపోషణ దారులు

40 సం॥ అనుభవం
వరి బీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు:
కె అండ్ కె విజన్లర్డ్ తయారుదారు
గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ ప్రెస్, హైద్రాబాద్-12.
ఆఫీస్ ఫోన్: 42870, ఇంటిఫోన్: 38544

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విశేషనష్టంతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరమవుతుంది!

అజీర్ణం
వల్ల మీరు
బాధపడుతున్నారా?
హ్యూలెట్స్
మిక్చర్
తీసుకొని -
తిరిగి తినడం
ప్రారంభించండి

సి.జె. హ్యూలెట్ అండ్ సన్
(ఇండియా) ప్రైవేట్
లిమిటెడ్
మద్రాసు 600 002,
కలకత్తా 700 001
SAA CJH/1191

పులిబొమ్మ

పెళ్ళాం కాబోసు, చిరిగిపోయి పేలికలుగా వ్రేలాడుతున్న చీరను వంటికి చుట్టబెట్టుకుంటూ పన్నని చేతులు దగ్గరగా ముడుచుకుని నిలబడింది. ఆమె శరీరంలో ఎక్కడా కండలేదు. చిరిగిపోయిన చీరలోంచి తొడ చాలా భాగం కనిపిస్తూంది.

'భగవంతుడా! ... యవ్వనం యింత వికృతంగాకూడా వుంటుందా? ...' రాజయ్య చెల్లెలూ, తల్లీ, తండ్రీ, కొడుకూ ఆవెనుక. ఎవరికీ ఏమాత్రం కండలేదు. బక్కపేగులూ చాలిచాలని బట్టలూ ...

'బాబూ దయచూపాలి. కూడు లేదు నిన్నా, యియ్యాలా ... ఆడోరోజు పన్నోళ్ళే వచ్చిన డబ్బులు వడ్డీకి పోతన్నాయి. ఈ దిక్కుమాలిన రోగాలు మమ్మల్నెత్తుకుపోయినా బాగుణ్ణు. ఆడిపేణం సుకంగానైనా వుంచేది.' రాజయ్య గురించి చెబుతూంటే, ప్రక్కనున్న ముసల్ది ఓ రాగం తీసింది. వాళ్లను చూళ్లేక గిరుక్కున వెనక్కి తిరిగాడు బాపిరాజు. దారి కనిపించడంలేదు. ఇదేవిటని ఆశ్చర్యంతో కళ్ళు నులుముకుంటే—

కళ్ళలో కన్నీళ్ళు!!...

ఆశ్చర్యపోయాడు బాపిరాజు. 'ఇదేవిటీ?... కన్నీళ్ళా..'

ఆంజా మధ్యాహ్నం రాజయ్య చేతులు కట్టుకుని ఎదురుగా నిల్చున్నాడు. 'పోలయ్య చెప్పాడు బాబూ... మీరు పిలిపించారుట...'

రాజయ్యకేసి పరీక్షగా చూశాడు బాపిరాజు. మనిషి పూర్తిగా పాడైపోయాడు. పీడు లేరుకునే దెప్పటికీ?

'ఏమనుకోకండయ్యా... డబ్బులిచ్చుకోలేకపోయాను... ఈ నాలుగు రోజులూ మీ పని చేసి, వడ్డీ డబ్బులన్నా జమకడతాను. పోలయ్య పూరికెడుతూ అంతా చెప్పాడు లెండి...' రాజయ్య అభిమానంతో కుంచించుకుపోతూ అన్నాడు. బాపిరాజు గుండెల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. వాటిని కళ్ళల్లోకి రాకుండా గట్టి ప్రయత్నంచేస్తూ అన్నాడు—

'మొత్తం యిప్పుడు నీకున్న అప్పు సంత?... వడ్డీతో కలుపుకుని...'

'మీదా బాబూ...' లోతుకు పోయినకళ్ళు పైకెత్తి అన్నాడు రాజయ్య.

'అందరిదీ కలిపి...' బాపిరాజు కంఠం కదిలిపోతోంది.

'వడ్డీతో కలిపి వెయ్యి రూపాయిలు బాబూ...' రాజయ్య మాటవింటూనే లోపలికి వెళ్ళి వచ్చాడు బాపిరాజు.

'ఇదిగో. ఈ డబ్బు తీసుకెళ్ళి అప్పులన్నీ తీర్చు.' బాపిరాజు చేయి జాపాడు. ఆ చేతిలో నోట్లకట్ట లున్నాయి.

'ఇందులో మీది కూడావుంది బాబూ...' తెల్లబోయి మాటరాక ఏదో అనేశాడు రాజయ్య.

'రాజయ్యా, నా దగ్గర పనిచేసిన వాడెప్పుడూ సుఖంగా వుండాలి. అప్పులు తీర్చు. బట్టలు కొను. కడుపునిండా తినండి. నాకు నువ్వు యివ్వనక్కర్లేదు.' బాపిరాజు మాటలు వింటూ రాజయ్య కళ్ళవెంట ధారాపాతంగా నీళ్ళు కారిపోయాయి. ఆ కన్నీటితో బాపిరాజు నిలుచున్న నేలను అభిషేకం చేశాడు.

* * *

వున్నమి వెళ్ళి నాలుగు రోజులయింది. పల్లెటూళ్ళో పదిగంటలకే రెండు జాములు నిండినట్లుంది. దూరంగా ముసలి పీడు సాహెబు మర్రిచెట్టు దగ్గర మంటకు చలి కాగుతూ కునుకుతున్నాడు.

బాపిరాజు అటుచూస్తూనే చటుక్కున గూడెం సందులోకి మలుపు తిరిగాడు. చిక్కని చీకటిలో మెల్లిగా అడుగులేస్తూ వెళ్ళున్నాడు. పోలయ్య గుడిసె లనమాలు చిక్కింది.

సన్నటి చలి ప్రారంభమయింది. అందరూ యిళ్లలో వెచ్చగా నిద్రపోతున్నారు.

భూకంపానికి చెదరని ఇళ్లు

భూకంపాలు తీవ్రంగాసంభవించినప్పటికీ, ప్రజలు చాలా హాయిగా ఇండ్లలో గడపగల అనేక అంతస్తుల భవనాలు త్వరలోనే నిర్మాణం కానున్నాయి. ఈ భవనాలను 'స్ప్రింగ్'లపై నిర్మిస్తారు ప్రస్తుతం ఇలాంటి భవనాన్ని ప్రయోగాత్మకంగా ఆష్కాబాద్‌లో నిర్మించారు. ఈ విషయం భూకంపాలకు నిలబడగల కట్టడాల గురించి పరిశోధన చేస్తున్న సోవియట్ డిజైనర్ల సమావేశంలో పేర్కొన బడింది. ఉక్కు స్ప్రింగులు భవనం పునాదులకూ, భవనాలకూ మధ్య నెలకొల్ప బడతాయి. ఈ స్ప్రింగులు ఏలాంటిభూప్రకంపనలనైనా తట్టుకొని అనేక దశాబ్దాలపాటు నిలబడతాయి.

'వరలక్ష్మి గుండెల్లో చలి కాచుకోవాలి' వెచ్చబడుతున్న ఆలోచనలతో తలుపునెట్టాడు బాపిరాజు. మొదట రానని మొరాయించినా, ఒక్కవూపుకు తలుపు తెరుచుకుంది. తలుపు గడియ నీరసంగా ఆటూ యిటూ వూగుతూంది.

'ఛీ! ... ఛీ! ...' తలుపు చప్పుడుకు మెలుకువవచ్చి కుక్క కాబోలని కంగారుపడింది వరలక్ష్మి దగ్గరగా చలికిలబడ్డ ఆకారాన్ని చూసి తుళ్ళిపడి కళ్ళు నులుముకుంది. గట్టిగా అరవబోయి బాపిరాజును గుర్తుబట్టి ఆగిపోయింది.

'మీరా?...' మెల్లిగా ఆశ్చర్యంగా అంది వరలక్ష్మి.

'అవును. నేనే ... ఎప్పటినుండో నీమీద మనసూ ... ఈ రోజు వుండబట్టలేక వచ్చేశాను...' మెలిగా అంటూనే చేతులతో వరలక్ష్మి శరీరాన్ని చుట్టివేస్తున్నాడు బాపిరాజు. అతడి చేతులను తప్పించుకోవాలని చూస్తూ మెల్లిగా బాధగా అంది వరలక్ష్మి–'అబ్బా...తప్పు...తప్పు...నా కిట్టం లేదు...తప్పయ్యా...వెళ్ళిపోండి...'

వరలక్ష్మి గుండెలు తన గుండెల్ని తాకగానే బాపిరాజు తలలో ఏదో మెరుపు మెరిసినట్లయింది. ఒక్క క్షణం కళ్ళు బైర్లు కమ్మినట్లయింది. 'పోలయ్య పుప్పుతిన్న విశ్వాసం మానవత్వమై తనకూ, వరలక్ష్మికి మధ్యలో కార్చిచ్చులా రగుల్తోంది. ఆమాటలు వరలక్ష్మి అంటున్నట్లు అనిపించలేదు. పోలయ్య ఎడుస్తూ బ్రతిమాలుతున్నట్లుగా వుంది.' వరలక్ష్మిని వదిలి ఒక్క వుదుటున లేచి నించున్నాడు బాపిరాజు.

'ఏమనుకోకు వరలక్ష్మి ... ఏదో పిచ్చెక్కినట్లయి, యిలా వచ్చాను. ఇంకెప్పుడూ నీ జోలికిరాను. ఏమీ అనుకోకు ... ఏమీ అనుకోకు...'' వేగంగా బైటికి వెళ్ళిపోతున్న బాపిరాజును చూస్తూ తెల్లబోయింది వరలక్ష్మి.

ఆ మరునాడు మెరకచేనులో వేరుశనగను చూడబోయిన బాపిరాజును ఆదరాబాదరా కలుసుకుంది వరలక్ష్మి.

'రాత్రి మీరొచ్చేవేళకు రాజయ్య కూతురు నాకు సాయం పడుకుంది. అందుకే నిన్న మీరొచ్చినా వద్దన్నాను. అసలు ... మీ కమతంలోకి వచ్చినప్పటినుంచే మీ మీద మనసయింది. మా యింటికొద్దు ... ఈ మధ్యాహ్నం గంపెత్తుకుని మీ యింటికే వస్తా... మీ అమ్మగారప్పుడు నిద్దరోతారు కూడా ...' బుగ్గలు సిగ్గుతో సిగ్గుతేరుతుంటే తలవంచుకుని అంది వరలక్ష్మి.

ఆశ్చర్యంగా ఆమెవైపు చూస్తున్న బాపిరాజుకు చటుక్కున పోలయ్య మాటలు జ్ఞాపకం వచ్చాయి– 'పులిబొమ్మకు చందనం బోను చేయించండయ్యా' అంటూ ... ఇప్పుడనిపిస్తోంది ఆ రకం బోను పోలయ్య వరలక్ష్మికి చేయిస్తే బాగుంటుంది.

'ఏదో పొరపాటు జరిగిపోయింది వరలక్ష్మి ... ఇక దాన్ని గురించి, ఆలోచనలు పెట్టుకోకు. నీకూ, నాకూ ఇలాంటి సంబంధాలు ఇకనుంచీ వుండవు...'

వెళ్ళిపోతున్న బాపిరాజును చూసి అభిమానంతో వరలక్ష్మి ముఖం ఎర్రబడింది.

* * *

శుభలేఖల కట్ట టేబులుమీద పడవేసి, వుస్సురంటూ వడక్కుర్చీలో వాలిపోయాడు బాపిరాజు. చేతిలో మంచినీళ్ళు పట్టుకుని వచ్చింది బాపిరాజు తల్లి.

'ఏరా, నీ కొడుకేం చేస్తున్నాడు? బాగున్నాడా? చదువుతున్నాడా?' తల్లి ప్రశ్నకు సమాధానంగా అన్నాడు బాపిరాజు- 'నీ మనవడికి పెళ్ళి నిశ్చయం చేసుకొచ్చానమ్మా. ఇంక పదిరోజులుంది పెళ్ళి' కొడుకు మాటకు తెల్లబోయి ఆవిడ నిలబడిపోతే, కాబోయే కోడలు కంటిముందు కనపడింది బాపిరాజుకి.

తనేం చేశాడు?...ఎలాగైనా పెళ్ళి ఆపాలని వెళ్ళాడు. అవసరమైతే ఆ అమ్మాయి శాల్తీని ఈ లోకంనుండి తప్పించివేయాలనుకున్నాడు. తీరా యేమయింది? మర్చిపొమ్మని తనన్న మాటకు గిర్రున కళ్ళలో నీళ్ళు తిరిగిదీనంగా తనవైపు చూసిందా అమ్మాయి. గుండెల్లో దిగిందా చూపు. ఆ చూపులో కన్న కొడుకు హృదయం కలిసిపోయి వుంది. ఏడుస్తూనే అంది ఆ అమ్మాయి. 'నేను చచ్చిపోతానండి'

ఆ మాటలో తన్ను తాను పరీక్షగా చూసుకున్నాడు. తన శరీరం తనకే వికృతంగా కనపడింది. జీవితంలో మొట్టమొదటిసారి తన్ను తాను అసహ్యించుకున్నాడు. ఆ అసహ్యంలో తనేం చేశాడో తనకే తెలియదు.

తీరా. ఆ అమ్మాయి తల్లిదండ్రులతో మాట్లాడి, ప్రభాకరానికి పెళ్ళి కుదుర్చుకు వచ్చాడు.

'కుందనపు బొమ్మ' తన కోడలు.

* * *

రామ కోవెలలో పంతులుగారు పురాణం చెబుతున్నారు. మెల్లగా అక్కడ కూర్చున్నాడు బాపిరాజు,

'మంచీ, చెడూ – రెండు జాతులు మనుషుల్లో మానవత్వం ప్రతి మనిషిలో అంతరీనమై వుంటుంది. మనిషి ఆకారాన్నిబట్టి మనం మంచీ, చెడూ నిర్ణయించలేం. ఉదాహరణకు ఒక పులిబొమ్మ వుందనుకోండి...

బాపిరాజు ఉలిక్కిపడ్డాడు.

పులి స్వభావాన్ని ఎంత ద్వేషిస్తామో, భయపడతామో, ఆ బొమ్మను చూసి అంత ముచ్చట పడతాము. పులి స్వభావం ఆ మనిషి పైపై ఆకారమూ, ప్రవర్తనా...అంతరీనమైన మానవత్వం, మంచితనమే ముచ్చటైన ఆ పులిబొమ్మ !...'

బాపిరాజు నిర్లిప్తంగా ఆయన మాటలు వింటున్నాడు.